# మనం



# విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

మంగళవారం | 25 | ఫిబ్రవరి | 2025 పేజీలు: 5




## మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

అనకాపల్లి జిల్లా, ఫిబ్రవరి 24 మనం న్యూస్: మైక్రో అబ్జర్వర్లు సాధారణ పరిశీలకుల నియంత్రణ, పర్యవేక్షణ లో పనిచేయాల్సి ఉంటుందని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికల నేపథ్యంలో సూక్ష్మ పరిశీలకుల శిక్షణ కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టరు హాజరై మైక్రో అబ్జర్వర్లు ఎన్నికల్లో నిర్వర్తించ

-మిగతా 2లో



ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి జాతరని రాష్ట్ర పండగగా ప్రకటించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి వినతి పత్రం అందజేసిన మాజీ మంత్రి వర్యులు, అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ.

# చికెన్, గుడ్లు నిర్భయంగా తినొచ్చు

### జిల్లాలో బర్డ్‌ఫ్లూ వ్యాధి లేదు

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్




విజయనగరం, ఫిబ్రవరి 24 మనం న్యూస్ : జిల్లాలో బర్డ్స్ వ్యాధి గానీ, ఆ లక్షణాలు గల వ్యాధిగ్రస్తులు గానీ లేరని పశు వైద్యాధికారులు ధృవీకరించారని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తెలిపారు. అందువల్ల ప్రజలు చికెన్, కోడిగుడ్లను నిర్భయంగా తినొచ్చని సూచించారు. బర్డ్స్ వ్యాధి, చికెన్, కోడిగుడ్ల వినియోగంపై తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులతో సోమవారం సాయంత్రం సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా శాఖలు తీసుకున్న చర్యలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యుల నివేదికల ప్రకారం జిల్లాలో బర్డ్స్ లక్షణాలు ఎక్కడా లేవని, ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. పాఠశాలలు, కెజిబివిలు, హాస్టళ్లు, సంక్షేమ పాఠశాలల విద్యార్థులకు, అంగన్వాడీ కేంద్రాల చిన్నారులకు, తల్లులకు గుడ్లు సరఫరా చేయడమే కాకుండా, వాటిని తీసుకొనే విధంగా అవగాహన కల్పించాలని సూచించారు. ముఖ్యంగా క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బందిని చైతన్య పరిచి, గుడ్లను వినియోగించే విధంగా చూడాలని చెప్పారు. గుడ్లను కనీసం 70 డిగ్రీల వేడివద్ద ఉడికించినప్పుడు ఎటువంటి వ్యాధీ సోకదని, సూక్ష్మజీవులు నశించిపోతాయని తెలిపారు. విద్యార్థులకు గుడ్లను సరఫరా చేస్తున్న పౌల్ట్రీ ఫారాలను తనిఖీ చేసి, పరిశుభ్రత పాటించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో డిఈఓ మాణిక్యం నాయుడు, పశు సంవర్ధకశాఖ జెడి డాక్టర్ వైవి రమణ, డిఆర్డిఏ పిడి ఎ.కల్యాణచక్రవర్తి, డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ జీవనరాణి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



## వల్దిపనస గ్రామానికి కలుషిత నీరే ఆధారం

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు మరమ్మత్తులు మరిచిన అధికారులు, ప్రజాప్రతినిధులు.

విరాళం వేసుకుని పాడైపోయిన మోటార్కు మరమ్మత్తులు

2



## మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

**మొదటి పేజీ తరువాయి**

వలసిన విధులపై క్షుణ్ణంగా వివరించారు. జిల్లాలో ఈ నెల 27న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎంఎల్సీ ఎన్నికలు జరగనుందని అన్నారు. దీని కోసం నియమించిన పరిశీలకులు ఎన్నికల ప్రక్రియను పూర్తిగా పర్యవేక్షించ వలసి ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరగకుండా చూడటమే కాకుండా, ఉల్లంఘన జరిగితే, ఆ సమాచారాన్ని సీల్ కవర్లో పెట్టి సాధారణ పరిశీలకుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ప్రతి పరిశీలకులు ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనలను తూ.చ తప్పక పాటించాలని, అందువలన ప్రతి ఒక్కరూ దీనిపై అవగాహన చేసుకొని, సందేహాలను నివృత్తి చేసుకోవాలని పేర్కొన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగు ప్రక్రియలో కలుగజేసుకోకూడదని తెలిపారు. పోలింగు నిర్ణీత సమయానికి ప్రారంభించాలన్నారు. బ్యాలెట్ బాక్సులు ఖాళీగా ఉన్న విషయాన్ని ఏజెంట్లు సమక్షంలోనే నిర్ధారించుకొని, పోలింగు ప్రారంభించాలని జిల్లా కలెక్టరు తెలిపారు.

జిల్లా రెవిన్యూ అధికారి వై. సత్యనారాయణరావు, ట్రైనింగ్ ప్రోగ్రాం అధికారులు డి.పి.ఆర్.సి. జిల్లా కోర్డినేటరు నాగలక్ష్మి, సివిల్ సప్లయి జిల్లా మేనేజరు పి.జయంతి ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఎన్నికల సెక్షను సూపరింటెండెంటు ఎస్.వి.ఎస్.ఎస్. నాయుడు, డిప్యూటీ తహశీల్దారు పి. అరుణ చంద్ర ఎన్నికల నిబంధనలు మరియు మైక్రో అబ్జర్వర్లు విధులపై శిక్షణ అందించారు.

# వల్దిపనస గ్రామానికి కలుషిత నీరే ఆధారం

**నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు మరమ్మత్తులు మరిచిన అధికారులు, ప్రజాప్రతినిధులు.**

**విరాళం వేసుకుని పాడైపోయిన మోటార్కు మరమ్మత్తులు**



అరకులోయ, ఫిబ్రవరి 24 మనం న్యూస్:- మండలంలోని ఇరగాయి పంచాయతీ వల్దిపనస గ్రామంలో (పీవీటీజి) గిరిజనులు సురక్షిత త్రాగునీటి సౌకర్యం లేక ఆ గ్రామస్తులకు కలుషితమైన ఊట గడ్డ నీరే దిక్కవుతుంది. కలుషితమైన నీటిని సేవించి పలు రకాల వ్యాధుల బారిన పడుతున్న సంబంధిత అధికారులు మాత్రం సౌకర్యం కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ఆ గ్రామస్తులకు తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. ఇదివరకు జల జీవన్ పథకం ద్వారా బోరు బావి తవ్వి కుళాయిలను కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ గ్రామంలో ఏడాది నుంచి మోటర్ మరమ్మత్తులకు గురికావడంతో మంచి నీటి సమస్యలకు తిప్పలు తప్పడం లేదు.ఆ గ్రామంలో నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు దర్శనమిస్తుంది.ఆ గ్రామంలో సుమారు 36 కుటుంబాలు ఉండగా, 219 మంది జనాభా ఉన్నారు. ఇప్పటి వరకు తాగు నీటి సౌకర్యం కల్పనకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఆ గ్రామస్తులు ఊట గడ్డ పైనే ఆధారపడి కలుషిత నీటిని సేవిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆ గ్రామంలో మరమ్మత్తు గురైన భావి మోటర్ ను రిపేర్ చేసి సురక్షితమైన తాగునీరు అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేపడతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

### ఆ గ్రామ గిరిజనులు (పివిటీజీ) విరాళంతో పాడైపోయిన మోటర్కు మరమ్మతు

వల్దిపనస గ్రామ (పివిటిజి) గిరిజనులు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వేసవిలో ఎండలు ముదిరే కొద్ది నీటి ఎద్దటి మరింత తీవ్ర పరిస్థితి నెలకొని ఉంది. తాగునీటి కష్టాలను పరిష్కరించే నాధుడు లేకపోవడంతో ఆ గ్రామంలోని పిటిజి గిరిజనులు కొంత విరాళాన్ని పోగుచేసుకుని తాగునీటి మోటార్లను మరమ్మత్తులు చేసుకున్నారు. తాగునీటి కష్టాలపై అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో ఆ గ్రామ గిరిజనులు పివిటిజీలు మండిపడుతున్నారు.

### తాగునీటి కష్టాలు సురు

గిరి గ్రామంలో తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయి. వేసవి ఆరంభానికి ముందే తాగునీటి కటకట తీవ్రమవుతుంది. గుక్కెడు మంచినీరు కోసం గిరిజనలు నానా పాట్లు పడుతున్నారు. వేసవి ఆరంభంలోనే పరిస్థితి తీవ్రగా ఉంది. ఇక ఏప్రిల్ మే మాసాల్లో నీటి ఎద్దడిని ఎలా ఎదుర్కోవాలి ఆందోళన వ్యక్తం అవుతుంది. ప్రభుత్వం తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గిరిజనలు కోరుతున్నారు.






# ఆకట్టుకున్న కోలాటాలు

(నక్కపల్లి, ఫిబ్రవరి 24 మనం న్యూస్.)పద్మశాలీల కులదైవం శ్రీ భావనాఋషి శూశాల సంబరం సందర్భంగా భక్తమార్కెండేయ కమిటీ ఏర్పాటుచేసిన పలు కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఆలయంలో మహోత్సవాన్ని పురష్కరించుకొని భజన మండలి మహిళా సభ్యులు అలరించిన కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇదిలా ఉండగా, చలువ పందిరి క్రింద భక్తమార్కెం డేయ స్వామి, భావనాఋషిస్వామి రూపాలు మహిళల కోలాటాలు కొమ్ముల డాన్స్ భక్తులను ఆనందభరితులను చేసింది. విశేషంగా ఆకట్టుకున్నాయి. పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు.

# కన్నుల విందుగా వెంకన్న పెండ్లి రాటోత్సవం

నక్కపల్లి, ఫిబ్రవరి 24 మనం న్యూస్: మార్చి9వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఉపమాక వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలకు సంబంధించి సోమవారం ఉదయం ఆలయ ప్రాంగణంలో స్వామి వారి పెండ్లిరాటోత్సవ కార్యక్రమాన్ని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు వందలాది భక్తులు నడుమ నేత్రపర్వంగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో అర్చకులు గొట్టుముక్కల ప్రసాదాచార్యులు, కృష్ణమాచార్యులు శేషాచార్యులు సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధ్వజస్తంభం సమీపాన ఉదయం 7-50గంటలకు ముహూర్తం ప్రకారం పెండ్లి రాటోత్సవాన్ని పూజా కార్యక్రమాలతో నిర్వహించారు. మార్చి 9 నుంచి జరగనున్న స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల విశేషాలను ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు వివరించారు. అనంతరం స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల ఆహ్వాన పత్రికలను పెద్దలు, ఆలయ అధికారులు సమక్షంలో ఆవిష్కరించారు. పలువురికి ఆహ్వాన పత్రాలను అందజేశారు. ఈ ఆహ్వాన పత్రికలను భక్తులకు అందించేందుకు ముద్రణకు ముందుకొచ్చిన ఎస్. రాయవరం మండలం అడ్డరోడ్డుకు చెందిన ఎంబి షాపింగ్ మహల్ కు చెందిన మామిడి నాగేశ్వరరావు లను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వీసం రామకృష్ణ, కొప్పిశెట్టి వెంకటేష్ , ఆలయ మాజీ



చైర్మన్లు కొప్పిశెట్టి కొండబాబు, కొప్పిశెట్టి బుజ్జి, సి హెచ్ ఆర్ ఎస్ ఎన్ రాజు (పెంకులరాజు), ఆకేటి గోవిందరావు, సీరం నరసింహమూర్తి ,ఎలమంచిలి తాతబాబు, మీగడ సత్యనారాయణమూర్తి, కోసూరి శ్రీనివాసరావు, కొల్లాటి బుజ్జి, పాము గణేశ్వరరావు, నరిసే దిలీప్ ,కొప్పిశెట్టి జగదీష్, వెలగా శ్రీను, వెలగా సుధాకర్ ,పిక్కి గంగరాజు, తోట అప్పారావు ,సిద్ధ బత్తుల జోగారావు కుమారుడు, గరగ సూరిబాబు కుమారుడు, నరిసే హరిబాబు ,డి. రాంబాబు, నున్న బాబాజీ, కొప్పిశెట్టి వాసు, తోపాటు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.



# రఘువర్మ గెలుపును కోరుతూ దొన్ను దొర ప్రచారం

అరకు నియోజకవర్గం ఫిబ్రవరి 24 (మనం న్యూస్): శాసన మండలి సభ్యులుగా పాకలపాటి రఘు వర్మ గెలుపును కోరుతూ తెలుగుదేశం పార్టీ అరకు నియోజకవర్గ ఇన్చార్జి, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ సియ్యారి దొన్ను దొర సోమవారం ప్రచారం నిర్వహించారు. అరకు వేలి మండలంలో పలు స్కూల్లో ఆయన స్వయంగా సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడి రఘువర్మని గెలిపించాలని అభ్యర్థించారు.శాసన మండలి సభ్యులుగా రఘువర్మ గెలుపుతో ఉపాధ్యాయ,అధ్యాపక, ఆచార్యుల సమస్యల పరిష్కారానికి ఆస్కారం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఉపాధ్యాయ,అధ్యాపకుల ఆచార్య మిత్రులు తమ మొదటి ప్రాధాన్యత ఓటును రఘువర్మ గారికే వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని దొన్ను దొర పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం మద్దతుతో ఎన్నికల్లో నిలిచారని అత్యంత నిజాయితీపరులని టీచర్ల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో గొంతు వినిపించిన ఏకైక వ్యక్తి రఘువర్మ గారిని ఆయన పేర్కొన్నారు.రఘువర్మ గెలుపును ప్రతి ఒక్కరూ వ్యక్తిగతంగా భావించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అరుకు సాధారణ ఎన్నికల ఇన్చార్జి సబ్బవరం గణేష్, మండల అధ్యక్షుడు శెట్టి బాబురావు, మాజీ ఎంపిటిసి కుమార్, మాజీ సర్పంచ్ మహాదేవ్, బూత్ ఇన్చార్జి కళావతి, ఉప సర్పంచ్ చందునిర్మల, టీడీపి నాయకులు కొర్ర సుబారావు, కొర్ర భీమన్న,వంతల వెంకటరావు, టీడీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.









## మహాశివరాత్రి పండగ శుభాకాంక్షలు

**అరకు వేలి, డుంబ్రిగూడ,అనంతగిరి మండల భక్తులందరికీ ముందుగా మహాశివరాత్రి పండగ శుభాకాంక్షలు తెలియజేసిన అరకు సీఐ ఎల్ .హిమగిరి**

అరకు నియోజకవర్గం ఫిబ్రవరి 24 (మనం న్యూస్): రానున్న మహాశివరాత్రి పండగ సందర్భంగా గ్రామ కమిటీ గ్రామ పెద్దలకు నందివలస,డిగ్రీపుట్టు, ఎం అట్టగూడ,కురిడి,కాశీపట్నం, లుంగపర్తి,బొర్రాగృహాలు, శివాలయాలలో జరుపుకుంటున్న కమిటీ సభ్యులకు భక్తులకు అరకు సీఐ ఎల్ .హిమగిరి శుభాకాంక్షలు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలో జరగకుండా చూడాలని, పండగలో ఎటువంటి అసాంఘక కార్యకలాపాలు అసభ్యకరమైన నృత్యాలు, జూదం, వంటి కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, హెచ్చరించారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా కమిటీ సభ్యులే చూసుకోవాలని, సూచించారు. పండగకు వస్తున్న వాహనదారులు పోలీస్ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని,మద్యం తాగి వాహనాలు నడపరాదని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేసిన, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడిన కఠిన చర్యలు ఉంటాయని చెప్పారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా మీ పరిధిలో గల పోలీస్ స్టేషన్ లో వెంటనే తెలియజేయాలని అరకు సిఐ హిమగిరి తెలిపారు.

# చివరి రోజుతో ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక ప్రచారం

రంపచోడవరం : మనం న్యూస్ : అల్లూరి సీతారామ జిల్లా రంపచోడవరం మండలంలో సోమవారం నాడు ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎన్నికల సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం రంపచోడవరం మండలం కోరుమిల్లి, భీమవరం, భోగిపల్లి, ముసురుమిల్లి, మరియు బోర్నగూడెం గ్రామాలలో ఎన్నికల పరిశీలకులు దాడి రత్నాకర్ , మాజీ శాసనసభ్యులు శీతం శెట్టి వెంకటేశ్వరరావు , బాబు రమేష్ మరియు నియోజకవర్గ పరిశీలకులు చెల్లిబోయిన శ్రీనివాసరావు ఓటర్ల వద్దకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. రైతులను, చేనేత కార్మికులను ఆదుకుంటున్నారని ఓటర్లకు తెలియజేశారు. శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి విజయభాస్కర్ ల సారథ్యంలో జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని అదికూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం కి తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించడం వల్లనే సాధ్యమని ఓటర్లకు తెలియజేశారు. ఐదేళ్లగా గుంతల రోడ్లపై ప్రయాణించిన ప్రజలు నేడు కొత్త రోడ్లను చూస్తున్నారని, గుంతలన్నీ గూర్చి ప్రజలకు విముక్తి కల్పిస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తున్నదని దానిలో భాగంగానే పలు అంతర్జాతీయ బహుళజాతి కంపెనీలతో కలసి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు తీసుకు వెళుతున్నారని ఓటరులకు తెలియజేశారు. ఈ కంపెనీలు మన రాష్ట్రంలో పెట్టుబడులు పెడితే ఎంతోమంది చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పన



జరుగుతుందని తద్వారా రాష్ట్రానికి ఆర్థికంగా అభివృద్ధి కలుగుతుందని ఓటర్లకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రెసిడెంట్ కే సురేష్, భూతి ఇంచార్జ్ పి అనంత మోహన్, అడబాల బాపిరాజు, పండ చల్లన్న దొర, కారం సింహాచలం, పాటోజు సురేష్, కారం బాపిరాజు, పారా వెంకన్నబాబు, కొంచెం బాపన్న దొర, కోసు నాగన్న దొర, ఇక నాగన్న దొర, చవలం బాపిరాజు, కే గణపతి, కొండబాబు, పి ప్రభాకర్, వై నిరంజనీ దేవి, మడకం ప్రసాద్ దొర, కోటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువతే దేశానికి వెన్నెముక

## ముస్లిం యువత అన్ని రంగాల్లో ముందుండాలి – జమాల్ ఖాన్





చింతూరు మనం న్యూస్, ఫిబ్రవరి 24: భారతదేశ అభివృద్ధికి ముస్లిం యువత అద్భుతమైన సహకారం అందించాల్సిన అవసరం ఉందని ప్రముఖ ఆయుర్వేద వైద్యులు, జెకె సిటీ ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ పేర్కొన్నారు. ముస్లిం యువత కేవలం కూలి పనులకు పరిమితం కాకుండా ఉన్నత విద్యను అభ్యసించి, దేశ ప్రగతిలో భాగస్వామ్యం కావాలని ఆయన సూచించారు.

రంజాన్ క్రికెట్ టోర్నమెంట్లో భాగంగా రాజమహేంద్రవరంలోని జాంపేట సెంటర్లో మైనార్టీ ఐడియల్ యూత్ మూమెంట్ నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, 'భారతదేశంలో ముస్లిం యువతలో 30% మంది విద్యలో వెనుకబడి ఉన్నారు. చాలా మంది ప్రాథమిక విద్యను మధ్యలోనే విడిచిపెట్టి, సూక్ష్మ పరిశ్రమలు, వెల్డింగ్ షాపులు, టైర్ కోట్లు, చికెన్, మటన్ షాపుల్లో పని చేస్తూ తమ అసలైన ప్రతిభను కోల్పోతున్నారు' అని ఆవేదన వ్యక్తం చేశారు.

### విద్య వల్లే అభివృద్ధి జమాల్ ఖాన్:

జమాల్ మాట్లాడుతు ముస్లిం యువత తమ మేధస్సును అభివృద్ధికి ఉపయోగించుకోవాలని, ఉన్నత చదువులు చదివి, ప్రపంచ దేశాల్లో భారతదేశ గౌరవాన్ని పెంచాలని సూచించారు. 'భిన్నత్వంలో ఏకత్వం' సూత్రాన్ని పాటిస్తూ, భారతదేశం మతసామరస్యానికి నిలయంగా ఉండాలని ఆయన హితవు పలికారు. ముస్లిం యువత ఇతర మత బంధువులతో కలిసిమెలిసి, భారతదేశ సమగ్రతకు తోడ్పడాలని సూచించారు.

### మతసామరస్యానికి నిదర్శనం ఈ టోర్నమెంట్: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ఈ సందర్భంగా రాజమహేంద్రవరం శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, క్రీడల్లో కుల మతాలకు అతీతంగా పిల్లలు పాల్గొంటూ ఉత్సాహంగా ఉల్లాసంగా మతసామరస్యాన్ని కాపాడుతూ కలిసి మెలిసి ఆటల పోటీలలో పాల్గొనడం, ఇది మన భారతీయ సంస్కృతి అని తెలియజేస్తూ ఇక్కడ ముస్లిం యువత రంజాన్ పండుగకే పరిమితం కాకుండా, హిందువుల పండుగల్లో కూడా పాల్గొంటూ మతసామరస్యానికి నిలయంగా నిలుస్తున్నారని కొనియాడారు. రంజాన్ ఉపవాసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, తాను కూడా కనీసం మూడు రోజులు ఉపవాసం ఉంటానని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ముస్లింలకు పెద్దపీట వేస్తూ మసీదు మౌజనులకు ప్రభుత్వం ఇప్పటికే 47 వేల కోట్ల రూపాయలు విడుదల చేసిందని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ ఎంఎ షరీఫ్ మాట్లాడుతూ, ముస్లిం మైనార్టీల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని తెలిపారు. ముస్లిం యువత విద్యా రంగంతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, మతసామరస్యాన్ని పాటించాలని ఆయన సూచించారు.




క్రీడల్లో ప్రతిభ కనబరిచిన యువతను గుర్తించి, టోర్నమెంట్ విన్నర్స్కు రూ. 20,000, రన్నర్స్కు రూ. 15,000 నగదు బహుమతులు అందజేశారు. క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కలీముల్లా, జమాతే ఇస్లామి ఆర్గనైజర్ సిద్ధిఖి, సయ్యద్ ఉమర్, రాష్ట్ర మైనార్టీ సెల్ ఆర్గనైజర్ చాంద్ భాష, నూర్ భాషా, అధికార ప్రతినిధి సుభహాన్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహబూబ్ జానీ, ఆర్ జె వై మైనార్టీ సెల్ ఎస్కే అహ్మద్, ఎస్కే బషీర్, జిల్లా నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెన్సిల్ ముల్లుపై పరమ శివుని రూపం





(నక్కపల్లి, ఫిబ్రవరి 24 మనం న్యూస్.): ఇంటర్నేషనల్ చిత్రకారుడు జాతీయ అవార్డు గ్రహీత లిమ్కా బుక్ ఆఫ్ గిన్నిస్ వరల్ రికార్డ్ గ్రహీత మండలంలోని చిన్న దొడ్డిగల్లుకు చెందిన గట్టెం వెంకటేష్ మహాశివరాత్రి సందర్భంగా ఒక అపురూప రూపాన్ని తయారు చేశాడు. శివుని తాండవం చేస్తున్న రూపాన్ని చాకు పెన్సిల్ పై సుమారు పది గంటలపాటు కష్టించి తయారు చేశాడు. దీని ఎత్తు 18 మీటర్లు, వెడల్పు ఎనిమిది మీటర్లు ఉంటుందని మహాశివరాత్రి సందర్భంగా తయారు చేయడం జరిగిందని వెంకటేష్ తెలిపారు. ఈ రూపాన్ని చూసిన ప్రతి ఒక్కరు ఆశ్చర్యానికి గురయ్యారు.

## పెదబోదుగల్లం హైస్కూల్లో ప్రత్యేక తరగతులు నిర్వహణ



నక్కపల్లి ఫిబ్రవరి 24 మనం న్యూస్.:నక్కపల్లి మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్ లో గత రెండునెలలుగా రాత్రివేళల్లో తొమ్మిది గంటలవరకు అదనపు తరగతుల నిర్వహణతో విద్యార్థులు,తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభిస్తుంది. హెచ్.ఎమ్ చోడిశెట్టి సత్య నారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, ఎ.వి.ఎల్.ఎన్.కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు లు ఈ తరగతులను నిర్వహిస్తున్నారు. ప్రతీరోజు గంటన్నర సమయాన్ని ఆయా సబ్జెక్టులకు కేటాయించి విద్యార్థులలో నెలకొన్న సందేహాలను తీరుస్తున్నారు. విద్యార్థులకు అల్పాహారంగా దాతలు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల ఆర్థిక సహకారంతో రుచికరమైన నోరూరించే అల్పాహారాన్ని అందిస్తున్నారు.రాత్రివేళ ప్రారంభించిన తరగతులలో వెనుకబడిన విద్యార్థులు పట్ల ఉపాధ్యాయులు మరింత శ్రద్ధ చూపించి మెరుగైన ఫలితాల సాధనకోసం కృషిచేస్తున్నారు.తరగతుల అనంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థుల ఇండ్లకు చేరుకునేలా చేయడం విశేషం.ఆరోగ్యం పట్ల మరింత శ్రద్ధ కనబరచడంలో భాగంగా ఎప్పటికప్పుడు వారికి వైద్యపరీక్షలు చేయిస్తున్నారు విద్యార్థుల ను ఎ,బి,సి,డి లుగా సంసిద్ధత పరీక్షల ఆధారంగా విభజించి ఎ,బి గ్రేడులవారికి ,జిల్లా, మండల టాపర్గా నిలిచేలా, సీ,డీ గ్రేడ్ లవారికి సగటు మార్కులను సాధించేలా విద్యాశాఖ కార్యాచరణ ప్రణాళిక లను అమలుచేసి ప్రగతిని అంచనా వేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ప్రతీరోజూ పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొంటున్నారు.



## కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, ఫిబ్రవరి 24: కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో–వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో–జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## ఐదో రోజుకి చేరిన జ్ఞానజ్యోతి శిక్షణా

గంగవరం :మనంన్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గంగవరంలో సోమవారం నాడు ఎస్ఏయల్టీ జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఈరోజు 5 వరోజు పాడేరు నుండి జిల్లా అకడమిక్ పర్యవేక్షణా అధికారి కె.భాస్కర్ రావు సందర్శించడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్నం స్కూల్ సంసిద్దత కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం 5 సవంత్సరాలు నిండి స్కూల్ లో చేరే బిడ్డ లో సమగ్రభివృద్ధి ఏవిధంగా అభివృద్ధి చెందిదో తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుంది.ఈ కార్యకమానికి యమ్ ఈ ఓ, టి మల్లేశ్వర రావు,డి ఆర్పి ఎస్ సిహెచ్. కృష్ణదొర, ఎస్ రాజ్య లక్ష్మి, ఏడిబి నాయిడు, ఐసీడిఎస్ సూపరవైజర్స్ టీ. సత్యవతి, వి.జయలక్ష్మి ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# శివరాత్రికి ముస్తాబవుతున్న ఏజెన్సీ శివాలయాలు

అడ్డతీగల :మనం న్యూస్: రంపచోడవరం డివిజన్ అడ్డ తీగల ఈనెల 26వ తేదీ బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రంపచోడవరం ఏజెన్సీ లోని ప్రకృతి అందాల నడుమ కొలువై ఉన్న ఆ మహాదేవుని శైవక్షేత్రాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్నాయి. 24వ తేదీ సోమవారం నుండే ఏజెన్సీ అంతటా శివనామస్మరణ తో శివాలయాలు మారుమోగుతున్నాయి. చోళుల కాలంలో వెలసిన రంప పురాతన శివాలయం తో పాటు వై రామవరం మండలంలోని గురమంద, పూతికగుంట అడ్డతీగల మండలంలోని ఉబ్బ లింగేశ్వర స్వామి ఆలయం అమర వల్లభేశ్వర స్వామి సన్నిధి పైడి పుట్ట మల్లికార్జున స్వామి ఆలయం తో పాటు రాజవొమ్మంగి మండలంలోని జడ్డంగి శివాలయం వద్ద భక్తుల రద్దీ దృశ్య ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తున్నారు ఈ ప్రాంతంలో పుట్టి వేరువేరు రాష్ట్రాలతో పాటు సుదూర ప్రాంతాల్లో ఉద్యోగ వ్యాపారాల నిమిత్తం ఈక్కడి వారందరూ శివరాత్రి రోజున తమ స్వగ్రామాలకు వచ్చి మహాశివుని దర్శనం చేసుకోవడం ప్రతి ఏటా ఆనవాయిగా వస్తుంది. అంతేకాకుండా కోరిన కోరికలు తీర్చే మహా మహిమాన్వితమైన ఆలయాలుగా ఈ శైవ క్షేత్రాలకు విశేషమైన పేరు



ప్రఖ్యాతలు ఉండడంతో ఎంతోమంది పట్టణ ప్రాంతాల నుండి వచ్చి తమ మొక్కులను చెల్లించుకుంటారు. అంతేకాకుండా కుటుంబంతో సహా ఈ ఆలయాల వద్ద జాగారం చేయడం కూడా జరుగుతుంది. అలాగే ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులను కూడా ఈ ఆలయాల సమీప గ్రామాలకు సైతం ప్రత్యేక సర్వీసులు నిర్వహించడం వల్ల భక్తుల రద్దీ అధికంగా ఉంటుంది. అందుకోసం స్థానిక పోలీసు వ్యవస్థ కూడా ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పటిష్ట భద్రతను కూడా ఏర్పాటు చేసినట్లు రంపచోడవరం డిఎస్పి సాయి ప్రశాంత్ తెలిపారు.



# గెలుపు వ్యూహంపై చర్చ

విశాఖపట్నం, ఫిబ్రవరి 24 మనం న్యూస్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన పాకలపాటి రఘువర్మ విజయానికి శ్రేణులను సమాయత్తం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. సోమవారం ఎం.వి.పి. కాలనీలోని గంటా నివాసానికి వచ్చిన ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవితో ఎన్నికల్లో విజయానికి అనుసరించాల్సిన వ్యూహం గురించి ఆయన చర్చించారు. ఈనెల 27 న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం తీరు, ఉపాధ్యాయుల మద్దతు, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను గంటాకు చిరంజీవి వివరించారు. అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిగా రఘువర్మ అభ్యర్థిత్వం పట్ల ఉపాధ్యాయుల్లో సానుకూలత ఉందని గంటా అన్నారు. కూటమి ప్రభుత్వంలో విద్యా రంగం అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఉపాధ్యాయులు స్వాగతిస్తున్నారని పేర్కొన్నారు. ఓటర్లను స్వయంగా కలిసి ఉపాధ్యాయుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరు వివరించాలని గంటా సూచించారు.

# లంచం తీసుకొంటూ ఎ.సి.బి.కి పట్టుబడ్డ పాలకొండ మునిసిపల్ కమిషనర్



పార్వతీపురం మన్యం జిల్లా, ఫిబ్రవరి,24 మనం న్యూస్ : డా భారతి అనే ఆమె జనన ధ్రువీకరణ పత్రం జారీకి కు సంభందించి పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ మునిసిపల్ కమిషనర్ కి సమాచార హక్కు చట్టం క్రింద కొందరు సమాచారం అడిగి యున్నారు. ఆ సమాచారానికి సంభందించిన విషయంలో సదరు డా // భారతి కి సహాయం చేస్తానని చెప్పి, పాలకొండ మునిసిపల్ కమిషనర్ అయిన యస్. సర్వేశ్వర రావు రూ.20,000/- లంచంగా ఆమెను డిమాండు చేసినారు. దానిమీదట భాదితురాలు, అతను అడిగిన లంచం డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక, విజయనగరం ఎ.సి.బి. అధికారుల కు ఫిర్యాదు చేసినది. విజయనగరం ఎ.సి. బి. అధికారు లు, కేసు నమోదు చేసి, సదరు యస్. సర్వేశ్వర రావు ఆ లంచం డబ్బులు రూ. 20,000/- లను తన కారు డ్రైవర్ గా పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగి అయిన రమణరాజు ద్వారా, తీసుకొంటుండగా వారివురుని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొన్నారు. అరెస్టు చేసిన వారివురిని న్యాయస్థానంలో హాజరు పరచనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు లంచం డబ్బుల కొరకు ఎవరినైనా వేధించినట్లయితే, సంభందిత జిల్లా ఎ.సి.బి అధికారులకు కాని లేదా ఎ.సి.బి టోల్ ఫ్రీ నెంబరు 1064 ద్వారా కాని తెలియపరచవచ్చునని తెలిపారు.



# తాగునీటి సమస్యను పరిష్కరించండి

**సిపిఎం మండల కార్యదర్శి కే రామారావు**

అరకులోయ ఫిబ్రవరి 24 మనం న్యూస్:- బస్కి పంచాయతీ కొంత్రాయిగుడ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి కె రామారావు డిమాండ్ చేశారు.సోమవారం ఆ గ్రామాన్ని ఆయన సందర్శించారు. అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ తాగునీటి కోసం 30 కుటుంబాలు (పివిటిజీ) గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఫిర్యాదులు చేసిన పట్టించుకోకపోవడం విచారకారం. అధికారులు తక్షణమే స్పందించి బోరు వేసి తాగునీటి ట్యాంకును నిర్మించి, నీరందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.





# చెత్త నుండి సంపదపై అవగాహన కల్పిద్దాం

(నక్కపల్లి, ఫిబ్రవరి 24 మనం న్యూస్.): తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త సంపద కేంద్రానికి ఏ విధంగా అందజేయాలి అనే విషయంపై ప్రజలందరికి అవగాహన కల్పిద్దామని ఆ విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఎండిఓ దెందుకూరి సీతారామరాజు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిపిఓ శిరీష రాణి సారధ్యంలో మండలంలోని అన్ని పంచాయతీల్లో ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమంలో భాగంగా క్లాస్ మిత్రులకు ఏర్పాటు చేసిన ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ శిక్షణ కార్యక్రమం మండలంలోని అమలాపురం గ్రామపంచాయతీ నందు సోమవారం నిర్వహించారు. చెత్త నుండి సంపద తయారీ కార్యక్రమంలో భాగంగా పొడి చెత్త తడి చెత్త ను ప్రతి ఇంటి నుండి సేకరణ చేయుటకు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన చేయాల్సిన అవసరం ఉందని అప్పుడే ఎక్కడబడితే అక్కడ చెత్త ఉండదని తెలిపారు. చెత్త నుండి సంపద తయారిచేసి పంచాయితీలను ఆర్థిక గా బలోపేతం చేయుటకుకొరకు ప్రభుత్వం వారు ఒక్కరోజు శిక్షణ నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి చెత్త సేకరణ, బహిరంగ ప్రదేశాలలో చెత్త వేరుచేయుట,పాడిపశువువున్న రైతులు నుండి పేడ సేకరణ , వర్మీకంపోస్టు తయారి విధానము, కొరకు పంచాయితీ కార్యదర్శి లకు, క్లాప్ మిత్రాలకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఈవోపీఆర్డి మజ్జి శ్రీనివాసరావు, కార్యదర్శులు నర్సింగరావు తో పాటు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



# ఐదో రోజుకి చేరిన జ్ఞానజ్యోతి శిక్షణా

గంగవరం :మనంన్యూస్: అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ గంగవరంలో సోమవారం నాడు ఎస్ఏయల్టీ జ్ఞానజ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా ఈరోజు 5 వరోజు పాడేరు నుండి జిల్లా అకడమిక్ పర్యవేక్షణా అధికారి కె.భాస్కర్ రావు సందర్శించడం జరిగింది. అదేవిధంగా మధ్యాహ్నం స్కూల్ సంసిద్దత కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం 5 సవంత్సరాలు నిండి స్కూల్ లో చేరే బిడ్డ లో సమగ్రభివృద్ధి ఏవిధంగా అభివృద్ధి చెందిదో తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుంది.ఈ కార్యకమానికి యమ్ ఈ ఓ, టి మల్లేశ్వరరావు,డి ఆర్పి ఎస్ సిహెచ్. కృష్ణదొర, ఎస్ రాజ్యలక్ష్మి, ఏడిబి నాయిడు, ఐసీడిఎస్ సూపరవైజర్స్ టీ. సత్యవతి, వి.జయలక్ష్మి ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు హాజరయ్యారు.